# వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 12 సెప్టెంబర్ 2022


## చదువు చెప్పే గురువులపై నిర్బంధం సబబేనా?: ఎమ్మెల్సీ

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త**

ప్రభుత్వం చెల్లించాల్సిన 7 విడతల డిఎ బకాయిలు జగన్ సర్కార్ ఎప్పుడు పరిశీలిస్తుందని ఎమ్మెల్సి కత్తి నరసింహారెడ్డి, ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ ప్రశ్నించారు. ప్రభుత్వ అలసత్వాన్ని, ఉద్యోగ ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ నిర్బంధిస్తారా అని వారు మండిపడ్డారు. విద్యార్థులకు చదువులు చెప్పే గురువులపై నిర్బంధాలు, క్రిమినల్ కేసులు సబబేనా అని ప్రశ్నించారు. ఆదివారం ఎస్టియు అన్నమయ్య జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక బాలికల హైస్కూల్లో జిల్లా అధ్యక్షుడు జి.జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించి అనేక పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. అణగదొక్కాలని చూస్తే సమస్య జఠిలమవుతుందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కంబం బాలగంగిరెడ్డి, రాష్ట్ర నేతలు ఆదిశేషారెడ్డి, రవీంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శులు రమణారెడ్డి, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

## వ్యాయామంతో ఆరోగ్యం పదిలం : డాక్టర్ జయ భాస్కర్‌రావు

**నందలూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త**

నందలూరు మండలం రైల్వేఇనిస్టిట్యూట్ నందు వ్యాయామశాలను రెన్యూవేట్ చేశారు. దీనిని ఆదివారం రైల్వేడాక్టర్, ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ డాక్టర్ జయభాస్కర్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైల్వేపరంగా ఎంతో చరిత్ర కలిగి ఉందని అన్నారు. వ్యాయామశాలను ఇక్కడకు వచ్చేలా కృషి చేసిన ఘనత రైల్వే ఇనిస్టిట్యూట్ సెక్రటరి ఎస్ఎండి గౌస్‌మొహిద్దీన్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. రైల్వేఉద్యోగులు సమయం దొరికినప్పుడు వచ్చి దీనిని ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని ఆయన అన్నారు. అనంతరం ఇనిస్టిట్యూట్ సెక్రటరి గౌస్‌మొహిద్దీన్ మాట్లాడుతూ వ్యాయామశాలను ఏర్పాటు చేయడానికి తనకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించిన యూనియన్ సెక్రటరి కె.విశ్వనాథ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకొంటున్నానన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సురేష్‌కుమార్, నేనుగోపాల్, శేఖర్, కమలాకర్, రవిప్రకాష్, కమిటి సభ్యులు ప్రకాష్, రాజేశ్వరయ్య, హరేంద్ర, పీరయ్య, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

## దయనీయంగా నాగుల చెరువు

వ్యర్థాలతో నిండిన నాగుల చెరువు

- ప్రజా ప్రతినిధుల హామీలు గాలికి
- చెరువు చుట్టూ ఆక్రమణలు
- పట్టించుకోని అధికారులు
- రెవిన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం
- చెరువు నిండా ముళ్ల పొదలు

బద్వేలు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త : పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు దయనీయంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా ఈ చెరువు ద్వారా అటు పంట పొలాలకు, ఇటు త్రాగునీటి అవసరాలకు నీరందించే చెరువు నేడు దయనీయంగా మారడానికి ప్రజా ప్రతినిధులే కారణం అని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బద్వేలు పట్టణంలోని కుళ్ళిపోయిన వ్యర్థ పదార్థాలన్నీ పట్టణానికి సమీపంలో ఉన్న నాగుల చెరువులో వేయడం వలన చెరువు అంతా కుళ్ళిన వ్యర్థ పదార్థాలు తేలియాడుతూ కనపడుతుంది. సుందరీకరణగా ఉండవలసిన నాగుల చెరువు నేడు దయనీయంగా మారడానికి బద్వేలు ప్రజా ప్రతినిధులే కారణమని ఒక పక్క ప్రజలు మండి పడుతుంటే గతంలో నాయకులు నాగుల చెరువుపై ప్రత్యేక దృష్టి పెట్టి సుందరీకరణగా చేస్తామని ఇచ్చిన హామీని గాలికి వదిలేశారు. వ్యర్థ పదార్థాలు చెరువులో వేయడం వలన అటువైపు నడవాలంటేనే దుర్వాసన తట్టుకోలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం బద్వేలుకు వచ్చిన రూ.130 కోట్ల నిధులలో నాగుల చెరువు సుందరీకరణగా ఖర్చు చేస్తారని ప్రజలు ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక్క ప్రజా ప్రతినిధి కూడా నాగుల చెరువుపై దృష్టిపెట్టక పోవడం బాధాకరం అని ప్రజలు మండి పడుతున్నారు. పట్టణానికి నడిబొడ్డున ఉన్న ఇంత ఆహ్లాదకరమైన చెరువును గాలికి వదిలేయడం వల్ల చెరువు పూర్తిగా ఆక్రమణలకు గురికావడమేగాక చెరువును చూడాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. చెరువు విస్తీర్ణం చుట్టూ 3 కిలోమీటర్లు ఉన్న ఈ చెరువుకు పడమర భాగంలో ఎక్కువగా నివాసాలు ఉన్నాయి. అలాగే చెరువుకు మూడు దిక్కులలో నివాసాలు ఉండగా ఒక పక్క బైపాస్ రోడ్డు ఉంది. దీనిని ఉపయోంచు కోవడం ఎంతో అవసరం అని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వదిలేయడంతో కబ్జాలకు గురవుతోంది. నీటి పారుదల శాఖ అధికారులు పూర్తిగా వదిలేయడమేగాక కబ్జాలకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు విన్పిస్తున్నాయి. దీనిపైన సంబంధిత అధికారులకు గతంలో నీటి సంఘం అధ్యక్షులు సింగసాని శివయ్య ఎన్నో మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. చెరువు చుట్టూ కొలతలు వేసి చెరువును రక్షించాలని ఎన్నో మార్లు అర్జీలు పెట్టినా ఫలితం లేకుండా పోయింది. రెవిన్యూ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నేడు కబ్జాలకు గురికావడమే (మిగతా IIవ పేజీలో)

కబ్జాకు గురైన నాగుల చెరువు

## చుక్కల భూములకు రెక్కలు....?

"అవి సొంత భూములే కానీ అమ్ముకోలేరు. పట్టాలు ఉంటాయి కానీ పేరు మార్చుకోలేరు. తమ అధీనంలో ఉన్నా సరే అవసరానికి మాత్రం ఉపయోగపడవు. అత్యవసర సమయాల్లో బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలన్న సాధ్యం కాదు. అలాంటి భూములతో అన్నమయ్య జిల్లాలో వందలాది ఎకరాలకు చెందిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఇదే అదునుగా కొందరు రెవిన్యూ అధికారులు వీఆర్వోలు దళారీలు రైతులను మభ్యపెట్టి చుక్కల భూములను క్రమబద్ధీకరిస్తామంటూ చుక్కలు చూపిస్తున్నారు."

రాయచోటి సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యాలయాల్లో లంచం లేకుండా పనులు జరిగాయి అంటూ సామాన్యులు సంతృప్తి చెందే పరిస్థితి కల్పించాలి. అవినీతి రహిత పారదర్శక పాలన ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తరసు అధికారులను ఆదేశిస్తున్నారు అలవాటు పడిన అధికారులు తమ పాత ధోరణి ఇంకా వదులుకోలేకపోతున్నారు ఇంకా మామూలు ఇవ్వక పోతే ఫైలు ముట్టడం లేదని ఆరోపణలు విని పిస్తున్నాయి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది చుక్కల భూము ల సమస్య ఇందుకు నిదర్శనం క్లెయిమ్స్ పరిష్కా రంలో అన్ని జిల్లాలు ముందుండాలని సీఎం జగన్ ఆకాంక్ష . బ్రిటిష్ కాలంలోనే భూమిశిస్తు ద్వారానే అధిక ఆదాయం వచ్చేది అప్పట్లో కొందరు రైతులు శిస్తు చెల్లించలేకపోయేవారు 1910లో భూసర్వే ఆధా రంగా కొలతలు వేసిన రెవెన్యూ అధికారులు రికార్డుల్లో నమోదు చేయలేని భూములను చుక్కల భూమిగా చుక్కలు పెట్టి వదిలేశారు అలా శిస్తు కట్టలేక వది లేసిన చుక్కల భూమిగా నమోదయై భూమ్మీద హక్కుదారులు ఉన్నప్పటికీ వీటిని నిషేధపు జాబితా లోకి చేర్చారు ఎన్నో ఏళ్లు అనుభవిస్తున్న హక్కు లేక ఇబ్బందులు పడుతున్నారు 100 సంవత్సరాలుగా చుక్కల భూమి సమస్యల పరిష్కారం కోసం అధికారు లకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయింది ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టినప్పుడు భూములు సాగు చేసుకుంటున్నా కొందరు రైతులు తగిన ఆధారాలు సమర్పించకపోవడంతో ఆర్ఎస్ఆర్‌లో ఆ సర్వే నెంబర్ల వద్ద కాలం 16లో చుక్కలు పెట్టారు పట్టాదారుల పేర్లు లేవు కనుక అలాంటి చుక్కల భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చి రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది పిల్లల చదువులు పెళ్లిళ్లు వైద్య ఖర్చులు ఇతర అవసరాల కోసం ఆ భూములు ఆన్లైన్ ఎక్కించుకోవాలంటే రైతులకు అవకాశం లేకుండా పోయింది వివిధ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం అలాంటి భూములను సేకరించిన ప్రభుత్వము నుంచి పరిహారం అందక రైతులు ఎన్నో అవస్థలు పడు తున్నా రు చివరకు గత ప్రభుత్వం ఇలాంటి భూములపై 12 సంవత్సరాలుగా అనుభవించుకుంటున్న రైతుల పేరిట క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశం కల్పిం చింది 2017 జులై 17న జీవో ఎంఎస్ నెంబర్ 298 జారీ చేసింది అదే నెల 28వ తేదీ సీసీఎల్ఏ సర్క్యులర్ కూడా విడుదల చేశారు.

**చుక్కల భూములు అధికారులకు కల్పతరువులు**

చుక్కల భూముల సమస్య రెవెన్యూ అధికారు లకు కల్పతరువుగా మారింది భూముల విలువను బట్టి రేట్లు నిర్ణయించుకున్నారు చుక్కల భూములను క్రమ బద్ధీకరించవచ్చని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో దళారీలు పుట్టుకొచ్చారు కొందరు ఇప్పటికే కొంత మంది చుక్కల భూములు ఉన్న రైతుల నుండి డబ్బు లు వసూలు చేయడం మొదలుపెట్టారు దీనిపై జిల్లా లో కొందరు తాసిల్దార్లు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది జిల్లా కలె క్టరేట్‌లో కూడా కొందరు దళారీలు చుక్కల భూము లను క్రమబద్ధీకరిస్తామంటూ మాయమాటలు చెబు తూ రైతులను మభ్యపెడుతున్నట్లు తెలిసింది ఇప్పటికే రాయచోటి సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి సుండుపల్లె వీర బల్లి రామాపురం మండలాల్లో చుక్కల భూములు అధి కంగా ఉండడం రెవిన్యూ అధికారులకు మామూలు జోరుగా అందుతున్నట్లు (మిగతా IIవ పేజీలో)

## నగరంలోని వైట్‌హౌస్ లాడ్జీలో అగ్నిప్రమాదం

- విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు
- ఏసీ యూనిట్ కాలి భారీగా నష్టం
- సకాలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

కడప క్రైం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: కడప నగరంలోని ఏడురోడ్ల కూడలి సమీపంలో ఉన్న వైట్‌హౌస్ లాడ్జీ ఐదవ అంతస్థులో ఆదివారం అగ్నిప్రమాదం సంభవిం చింది. 5వ అంతస్థులోని రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన ఔట్ డోర్ యూనిట్ ఎలక్ట్రిక్ ఏసీ విభాగంలో ప్రమాద వశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఏసీలు, అక్కడ నిల్వ ఉంచిన కల్యాణమండపానికి చెందిన చైర్లు, వంట సామగ్రి, అగ్నికి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. భారీ స్థాయిలో ఆర్థిక నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని సకాలంలో మంటలు ఆర్పగలిగారు. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం సంభవిం చిందే తప్ప ప్రాణ నష్టం జరగలేదు. లాడ్జీ యజమానికి మహబూబ్ హుసేన్ ఫిర్యాదు మేరకు ప్రాథమికం గా కేసు నమోదు చేసిన బసివిరెడ్డి ప్రమాదాలకు గల కారణాలను, జరిగిన తీరుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మంటలను అదుపు చేయడంలో కమలాపురం ఫైర్ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, సంజీవరాజు, వీరారెడ్డి, లీడింగ్ ఫైర్ మెన్ శ్రీరాములు, ఖలందర్, రాజశేఖర్, డ్రైవర్లు నూర్‌బాషా, ప్రతాప్‌రెడ్డి, జలీల్, సిబ్బంది రవికుమార్, రాజేష్, కరీముల్లా పురుషోత్తంలు పాల్గొని మంటలు సకాలంలో అదుపుచేశారు.

## మనకడప యాత్రలను సద్వినియోగం చేసుకోండి

### డ్వామా పీడీ యదుభూషన్‌రెడ్డి

**కడప సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ వి. విజయ్‌రామరాజు ఆదేశాలు, సూచనలతో రూపుదిద్దుకున్న మనకడప " యాత్ర లను సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి అన్నారు. జిల్లా ప్రజలకు "మన కడప " పేరుతో ప్రముఖ ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజి తో ఏర్పాటు చేసిన ఎయిర్ కండిషన్ ఇంద్ర బస్సును ఆదివారం స్థానిక ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న హరిత హోటల్ వద్ద జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ నెలలో రెండో రోజు 40 మందితో బస్సు బయలు దేరి వెళ్ళింది. ఈ సందర్భంగా డ్వామా పీడి మాట్లాడుతూ..ఈ యాత్రలో ముందుగా దేవునికడప, పుష్పగిరి కామాక్షి సహిత వైద్యనాదేశ్వరుని దర్శనంతో పాటు పెన్నానదీ సోయగాలు, ఒంటిమిట్ట కోదండ రామస్వామి దర్శనం, సిద్ధవటం కోటలోని అన్ని విశేషాలను చూసిన తరువాత తిరిగి హరిత హోటల్ వద్దకు చేరుకుంటుందన్నారు. ప్రముఖ దర్శనీయ స్థలాలను సందర్శించేందుకు తక్కువ ప్యాకేజీ సౌకర్యంతో 40 సీట్లు కెపాసిటి గల ఏపిఎస్ఆర్టిసి ఎయిర్ కండిషన్ ఇంద్ర బస్ సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెల ఆదివారాలతో పాటు రెండవ శనివారం కూడా ఈ పర్యటన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి కుల్లాయి స్వామి, తహశీల్దార్ శివరామి రెడ్డి, స్టెవ్ సీఈవో సాయిగ్రేస్, హరిత హోటల్ యూనిట్ మేనేజర్ రామ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసిపి పార్టీకి, ఎమ్మెల్యే కొరముట్లకు ఎప్పటికీ విధేయులమే

**చిట్వేలి సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

కే ఎస్ అగ్రహారంలో వినాయకుని నిమజ్జనంలో తలెత్తిన వివాదంపై ఆది వారం ప్రభాతవార్తతో మండల ఉప ఎంపీపీ సుబ్రహ్మణ్యం రెడ్డి, గ్రామ సర్పంచ్ చేతిపట్టు ప్రసాద్ రెడ్డివైసీపీ యువ నాయకులు కరుణాకర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ యువత భావోద్వేగానికి లోనై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పై వ్యతిరేకంగా నినాదాలు చేయడం తప్పేననిబీ వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లకు గ్రామస్తులు సోమవారం ఘనంగా నిర్వహించాలని అనుకున్నారని అంతలోనే పోలీస్ శాఖ వారు ఒత్తిడి వల్ల ఎలాంటి పూజా కార్యక్రమాలు లేకుండా వినాయక నిమజ్జనం చేపట్టాలని పట్టుబడంతో గ్రామ ప్రజలు అసంతృప్తికి లోనై రాజకీయ ఒత్తిడి వల్లే ఇలా జరిగిందని ఊహించి ఒకింత కొరముట్లపై విమర్శ చేశారనిబీ వారి ఊహల్లో ఎలాంటి వాస్తవాలు లేవని, మాలో ఎలాంటి వర్గాలు లేవని బీ జిల్లా పోలీస్ అధికారి నిర్దేశించడం వల్లే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని నిర్వహించక తప్పలేదని, అంతే తప్ప ఇందులో ఏ ఒక్కరి వ్యక్తిగత నిర్ణయాలు లేవని మేమంతా వైసీపీ పార్టీకి మరియు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులకు ఎల్లప్పుడూ విధేయులమే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి, చిన్న, మురళి, చిన్నబి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో.. తహసీల్దార్ కార్యాలయమా..

- ఎప్పుడు కూలుతుందోనని భయం గుప్పిట్లో అధికారులు



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం లోని తహసీల్దారు కార్యాలయం ఎప్పుడు కూలుతుందోనని అధికారులు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్ల దీస్తున్నారు. వర్షం పడిందంటేచాలు కార్యాలయం మొత్తం తడిసి ముద్దవు తోంది. కార్యాలయంలోని గదులపై పెచ్చులు ఊడిపోయి భయానక వాతావరణం నెల కొంది. ఈ మధ్య కాలంలో వర్షం పడినప్పుడు కార్యాలయ సిబ్బందిపై కప్పు ఊడిపడి తృటిలో ప్రమాదం తప్పింది. ఆర్ఐ సర్వేయర్, రికార్డు, కంప్యూటర్ కార్యాలయ సిబ్బంది వరండాకు ఉపయోగపడే స్తలంలో తమ పనులు నిర్వహించుకుంటూ గతంలో బియ్యం గోడౌన్‌కు ఉపయోగించిన గదిలో రికార్డులు భద్ర పరచుకోవాల్సి వచ్చింది. ఇక వీఆర్వోలు అద్దె భవనాల్లో పనులు చేసుకుంటున్నారు. వర్షం వచ్చిందంటే రికార్డులపై వాన పట్టలు కప్పి తీరాల్సిందే. పలు మార్లు రికార్డులు సైతం తడిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం 1981లో అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయం పై కప్పు పూర్తిగా దెబ్బతినడంతో కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. గతేడాది భారీ వర్షాల సమయంలో సమస్య తీవ్రం కావడంతో అప్పటి తహసీల్దారు భీమేశ్వర రావు ప్రైవేటు బిల్డింగ్ లోకి కార్యాలయం మార్చాలని చేసిన ప్రయత్నం ఫలించలేదు. విధి లేని పరిస్థితుల్లో కార్యాలయం ఎదుట నిర్మించిన సబ్ ట్రెజరీ కార్యాలయం క్రింది అంతస్తు ఖాళీగా ఉండడంతో అక్కడ తాత్కాలికంగా కార్యాలయం నిర్వహించు కోవడానికి నేటి కలెక్టర్ గిరీష పీఎస్‌కు అప్పటి తహసీల్దారు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ సైతం సమ్మతించి నట్లు చెప్పారు. అనంతరం తహసీల్దారు బదిలీతో సమస్య సద్దుమణిగింది. అయితే నేడు కార్యా లయం పరిస్థితి దారుణంగా తయారవడంతో ఏం ఏయాలో దిక్కు తెలియక నేటి తహసీల్దారు కళావతి తల పట్టుకోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో చాలీచాలని నిధులు కేటాయించడంతో అప్పట్లో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి తగిన నిధులు మంజూరు చేసి తహసీల్దారు కార్యాల యానికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## జిల్లా ముషాయక్ బోర్డు నూతన సభ్యులకు సన్మానం

**కడప వైద్య విభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

కడప నగరంలోని ట్రంక్‌రోడ్డులో ఉన్న ఉలేమా అయిమ్మ కమిటీ కార్యాలయంలో ఏపీ ముషాయక్ బోర్డు నూతన సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని ఉలేమ అయిమ్మ కమిటీ ప్రదాన కార్యదర్శి ముఫ్తీ సయ్యద్ సలీం బుఖారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మౌలానా సయ్యద్ నిజముద్దీన్ బుఖారి, జాయింట్ సెక్రటరీ సమీల్ బుఖారి, కోశాధికారి అయిన సయ్యద్ సలావుద్దీన్‌లకు శాలువాలతో ఘనంగా సాన్మనించి అభినందించారు. ముషా యక్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ తమ ఉలేమా అయిమ్మ కమిటీ అధ్యక్షులుగా ఎన్నో సేవలు చేస్తున్నానన్నారు. సయ్యద్ సలా వుద్దీన్ మాట్లాడుతూ ఇప్పుడు ఏపీ ముషాయక్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా తనను నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఉలేమా అయిమ్మ కమిటీ జనరల్ సెక్రటరీ ముఫ్తీ సయ్యద్ సలీం బుఖారి, సోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ హబీబ్‌బుఖారి మాట్లాడారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సయ్యద్ అంజాద్ మురాది విచ్చే శారు. ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ ముషాయక్ వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ అప్సర్ కడపవి సన్మా నించారు.

## మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గురుస్వామి

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:**

మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శిగా పోరుమామిళ్ళ పట్టణానికి చెందిన శంఖవరం గురుస్వామి ని ఈనెల 6న జరిగిన హ్యూమన్ రైట్స్ కంజర్వేషన్ ఆఫ్ ఇండియా సాధారణ సర్వసభ్యసమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందుకు సంబంధించిన ఉత్వర్వు కాపీని జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాదరావు గురుస్వామికి అందజేశారు. గురుస్వామి మాట్లాడుతూ జాతి, వర్ణ, కుల, మత, రాజకీయ వివక్షతకు గురికాకుండా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా సేవలు అందిస్తానన్నారు. హెచ్ఆర్సీఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దర్జాగా కబ్జా

తాళ్లపాకలో ప్రభుత్వ స్థలం ఆక్రమించి చదును చేసిన దృశ్యం

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త**

పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక సమీపంలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను నేతలు తమ సొంత ఆస్తుల్లాగా దర్జాగా కబ్జా చేస్తున్నారు. పేదలు సెంటు స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే వెంటనే స్పందించి ఆక్రమణలు తొలగించేందుకు ఆఘమేఘాల మీద పరుగులు తీసే క్షేత్రస్థాయి రెవెన్యూ అధికారులు పెద్ద నేతలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా ఉన్నతాధికారులకు చెప్పడంలేదు. సచివాలయ వ్యవస్థ ఉన్నా ఆక్రమణలపై చోద్యం చూస్తోంది. స్థానిక అవసరాలకు భవిష్యత్తులో ప్రభుత్వ భూములే కనిపిం చని పరిస్థితికి 'తాళ్లపాక' ఏర్పడింది. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలం కబ్జాకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తాళ్లపాక రెవెన్యూ పొలంలో సర్వేనంబరు 1046/5ఎలో 48 సెంట్లు, 1046 బిలో 1.26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అలాగే సర్వేనంబరు 1046/1లో మరో 55 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి పక్కనే జిరాయితీ పట్టా భూము లున్నాయి. ఈ భూములను అడ్డుపెట్టుకొని స్థానిక నేత ఒకరు మొత్తం ప్రభుత్వం భూమిని ఆక్రమించారు. పనులు కూడా చేపట్టారు. అధికారిక పార్టీకి చెందిన నేత కావడం, నియోజకవర్గ ప్రజాప్రతినిధికి సన్నిహితం కావడంతో స్థానిక రెవెన్యూ అధికారులు తెలిసినా పట్టించుకోలేదని తెలుస్తోంది. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమించి చదును చేసే పనులు కూడ కొంతకాలంగా జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఉండే విఆర్ఒకు తెలియదా? గ్రామ రెవెన్యూ అధికారి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం అందించారా? ఆర్ఐ తహశిల్దారు దృష్టికి తీసుకుపోయారా లేదా అన్నది స్పష్టం కావాల్సి ఉంది. కిందిస్థాయి సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయే సాహసం చేడంలేదు. గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు చేసినా, ఇక్కడ నుంచి విధి నిర్వహణ నిర్వహిస్తున్నా ఆక్రమణలు తెలుసుకోలేకపోతే ఏమనాలి? ఆక్రమణ దారులతో కుమ్మక్కయ్యారా లేక మనకెందుకులే అని కళ్లుండి చూడలేనివారిగా మారారా? ఎందుకు ఈ అలసత్వం? గ్రామాల్లో ప్రభుత్వ భూములు కాపాడలేక పోతే గ్రామ సచివాలయ వ్యవస్థకు అర్థం లేకుండా పోతుంది. ఇకనైనా తాళ్లపాక లో ఆక్రమణకు గురైన కోట్లు విలువ చేసే భూమిని రెవెన్యూ అధికారులు కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే.

## అభివృద్ధికి దూరంగా గ్రామాలు

### చినుకు పడితే చిత్తడి చిత్తడే..... వంకను తలపిస్తున్న ప్రధాన రహదారి

**బద్వేలు రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి శూన్యం అని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చినుకు పడితే ఆ గ్రామాలు మొత్తం చిత్తడిగా మారి, వర్షం పడిం దంటే రోడ్డుపై తిరగాలన్నా ప్రజలు ఇబ్బందిపడు తున్న పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని గ్రామ స్థాయి అధికారులకు ఆదేశించినప్పటికీ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు. వివరాలలోకి వెళితే పలు గ్రామాల్లో డ్రైనేజీ లేకపోవడం, డ్రైనేజీ ఉన్నచోట చెత్తా చెదారంతో నిండి రోడ్డుపైకి మురికి నీరు రావడం, వర్షం వస్తే నీరంతా రోడ్డుపైన నిల్వ ఉండడంతో సీజనల్ వ్యాధులకు గురికావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షా కాలం కావడంతో దోమల బెడద ఎక్కువగా ఉండి, ఇంటి ముందరే వంకలా తలపిస్తున్న మురికి నీరు ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలి ఆసుపత్రులపాలు చేస్తున్నాయి. దీంతో కొ

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ఎప్పుడు?

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై ఉక్కుపాదం మోపుతూ వారి సమస్యలను గాలికి వదిలేసిందని ఏపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఏపీటీఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. విద్యాశాఖ పదోన్నతులు ఇస్తామంటూ మభ్యపెడుతుందే తప్ప షెడ్యూలు విడుదల చేయటం లేదన్నారు. పేపర్ మీద పదోన్నతులు కాకుండా ప్లేసులతో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కన్వర్షన్ పేరుతో కాలయాపన చేస్తున్నదే తప్ప చేసిందేమీ లేదన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు ఎండమావిలా మారాయన్నారు. లాంగ్ స్టాండింగ్ 8ఏళ్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. పోరాటాలతో సాధించుకున్న సౌకర్యాలు ఒక్కొక్కటే రద్దు పరచడం అన్యాయ మన్నారు. షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అలీఖాన్, చెంగలరెడ్డి మాట్లాడుతూ సీనియారిటీ జాబితాలు సకాలంలో విడుదల చేయాలని కోరారు. రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా అన్ని పాఠశాలల్లో సిబ్బంది కొరత తీర్చాలని కోరారు. విద్యా బోధనకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు ఈశ్వరచంద్ర, ఉమాపతి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకోన్యాయం.. పెద్దలకో న్యాయమా?

– బుగ్గవంక రక్షణ గోడ నిర్మాణంపై తెదేపా నేతలు ఆగ్రహం..

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

బుగ్గవంక రక్షణ గోడ నిర్మాణంలో ఆక్రమణల తొలగింపులో పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయంగా అధికారులు వ్యవహరిస్తున్నారని తెలుగు దేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, కడప ఇన్‌ఛార్జి అమీర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు కడప తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లా డుతూ ప్రభుత్వం రక్షణ గోడ నిర్మాణంలో ఆక్రమణల తొలగింపులో పేదలకు అన్యాయం, పెద్దలకు న్యాయంగా వ్యవహరిస్తున్నారన్నారు. కనీసం వసతి, ఉపాధి చూపించకుండా పేదల ఇళ్లను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మేనమామ కమలాపురం ఎమ్మెల్యే థియేటర్ల ఆక్రమణలో అధికారులు ఎందుకు చొరవ చూపడం లేదని ప్రశ్నించారు. థియేటర్ల ఆక్రమణ స్థలాన్ని తొలగించకుండా అలైన్‌మెంట్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. నగరంలో స్టే ఉన్నా పేదల గృహాలను తొలగించిన అధికారులు సీఎం మేనమామ విషయం వచ్చే సరికి అలైన్‌మెంట్ మార్చి రక్షణగోడ నిర్మాణంలో సినిమా థియేటరు తొలగించకుండా మార్పు చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. అధికారులు అలైన్‌మెంట్ ప్రకారం రక్షణ గోడ నిర్మాణం చేపట్టనిపక్షంలో టీడీపీ తరు పున పోరాటం చేస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి కొడాలి నాని సభ్యత్వ, సంస్కారం మరిచి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యుడు పీరయ్య, పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, నగర ప్రధాన కార్యదర్శి జయకుమార్, టీడీపీ నేత అమీర్ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల్లో ఎమ్మెల్యే

కమలాపురం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

కమలాపురం అమ్మవారిశాల వద్ద రోడ్డు విస్తరణ పనులు త్వరగా కొత్త రోడ్డు పనులు సంపూర్ణంగా చేయలేదని ప్రజలు తెలపడంతో ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. రోడ్డు పనులను సందర్శించి ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టరుకు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక వేళ కాంట్రాక్టర్ పనులు చేయకపోతే తన సొంత నిధులతో పనులు పూర్తి చేయిస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం 4వ వార్డు కౌన్సిలర్ రాజోలి నిఖిల్‌రెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు

– ముస్లిం మైనార్టీ వర్గాలు

కమలాపురం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి మైనార్టీ వర్గాల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఇప్పటికే సీఎం ఇచ్చిన 98శాతం హామీలు అమలు చేసి మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలు పూర్తి చేసిన ఘనత ఆయనే దక్కుతుందని మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాదిక్ అన్నారు. అక్టోబరు 1వ తేదీ నుంచి వైఎస్ఆర్ షాదీ తుఫాన్ గ్రామ వార్డు సచివాలయం ద్వారా అమలు చేస్తారు. ఆ రోజు నుంచి నవశకం లబ్ధిదారులు మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తారన్నారు. గతంలో ప్రకటించిన నగదు కంటే అధికంగా ప్రకటించడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రకటించిన దుల్హన్ పథకానికి రెట్టింపు రూ.10వేలు చేసి పేద మైనార్టీ ముస్లింలందరి మనసు దోచుకున్నారు. ఈ కార్యక్రమంలో హిదయతుల్లా, ఖాజాహుసేన్, జిలానీ బాషా, ఇర్ఫాన్‌బాషా, గౌస్‌మున్నా, గౌస్ మోహిదీన్, మోనార్క్, జాఫర్‌హుసేన్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## సేవాతత్పరులు, కరోనా వారియర్స్‌కు సన్మానం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

సమాజంలో విస్తృత సేవలు అందించిన సేవా తత్పరులకు, కరోనా సమయంలో ఎనలేని సేవలందించి కరోనా వారియర్స్ గా గుర్తింపు పొందిన పాత్రికేయులకు ప్రొద్దుటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా సత్కరించి సన్మానించారు. సాయంత్రం స్థానిక గాంధీరోడ్డు లోని తల్లమ్ సాయి రెసిడెన్సీ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యస్థాపక అధ్యక్షుడు కల్వకుంట చంద్రసేన గుప్తా జన్మదినం సందర్భంగా సమాజం పట్ల గౌరవం, వృత్తి పట్ల అంకితభావం, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించిన పలువురు ఉపాధ్యాయులను, పాత్రికేయులను ఘనంగా సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు సగల. ఉపాధ్యాయులు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా పాత్రికేయులను సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, తమను గుర్తించిన వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ, ప్రజలందరూ సమాజం పట్ల గౌరవంగా మెలగాలని, చేసే వృత్తిని గౌరవించి అంకితభావంతో సేవలు అందించాలని, బాధ్యతాయుతంగా చేసే ఏ పనినైనా ప్రజలకు మేలు చేస్తుందని, అలా తాము నడుచుకున్నందునే నేడు సమాజంలో గౌరవం, కీర్తి, ప్రతిష్టలు ఇనుమడింప చేశాయని చెప్పారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్ గుప్తా, సెక్రెటరి కామేశ్వరరావు, ట్రెజరర్ శ్రీధర్, వేణు గోపాల్‌రావు, వాసవి క్లబ్ మెంబెర్స్, పలువురు ఆర్యవైశ్యులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## దయనీయంగా నాగుల చెరువు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కారణం అని ప్రజలు అంటున్నారు. దీనికి తోడు కబ్జాలకు గురవుతున్నా ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం మరో కారణం అంటున్నారు. ఎవరి రాజకీయ బలం, అండ బలం ఉంటే వారు కబ్జాలు చేస్తూ చెరువును పూర్తిగా కుదింప చేస్తున్నారు. చెరువు అంతా దయనీయంగా మారడమేగాక కుళ్ళిన వ్యర్థ పదార్థాలు ఒక పక్క, మరో పక్క కబ్జాలు, దీనికి తోడు దుర్వాసన, ఇలా పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు పరిస్థితి మారేదెన్నడో అని ప్రజలు అంటున్నారు.

**PASSPORT MISSING**

Gundluru Subbanarasamma W/o Yanadaiah D.No. 7/19, B.C. Colony, Cherlopalli (vi), Ontimitta (md), Y.S.R. Dist. A.P. Passport No. H 9211128 Passport missing in Fluds. Findout My Cell No. 8328548583

## పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

పొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో జరిగిన కార్యక్రమంలో పేద ఆర్యవైశ్య విద్యార్థినీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు శ్రీబుశెట్టి రామ్మోహన్‌రావు ప్రసంగిస్తూ ఆర్యవైశ్య సభ విద్యా సంక్షేమానికి కట్టుబడుతూ సభ ఆధ్వర్యంలో ఒక హాస్టల్ నిర్వహించడడం జరుగుతుందని ఈ వసతి గృహదాదాపు 20 మంది విద్యార్థులకు ఉచితంగా వసతి ఏర్పాటు చేయడం, విద్యార్థులకు మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఎంత మంది వచ్చినా హాస్టల్‌లో వసతి కల్పించుటకు ఆర్యవైశ్య సభ సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను ఆచరించి మంచి భవిష్యత్తుతో ముందకు సాగాలని ఆశిస్తున్నామన్నారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆశీస్సులు కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో సహాయపడు తున్న దాతలు అందరికీ వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీమత్ కన్యకా పరమేశ్వరీదేవి ఆశీస్సులు కలగాలని కోరారు. కార్యక్రమంలో సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, కోశాధికారి మిట్ట శంకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె అభివృద్ధిలో ఎంపీ మిథున్‌రెడ్డిదే కీలక పాత్ర

– మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో రాజంఎపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే కీలక పాత్ర అని మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర కొనియాడారు. ఆదివారం ఆయన జన్మదిన కార్యక్రమాన్ని క్రాస్ రోడ్డులో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజ శేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళి అర్పించారు. అనంతరం మిథున్‌రెడ్డి జన్మదిన సందర్భంగా భారీ కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వక్తలు తంబళ్ల పల్లె నియోజకవర్గం ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఎంపీ మిథున్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల సూచనలతో తంబళ్లపల్లె నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, కోఆప్షన్ వమెంబర్ జమాల్‌బాషా, మాజీ మండల అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్, మాజీ సింగిల్ విండో మెంబర్ నరేంద్రరెడ్డి, మాజజీ సర్పంచి వైవీ రమణారెడ్డి, మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, ఎద్దుల వారిపల్లి కరీముల్లా, కోటకొండ మల్లికార్జున, లాలూ సాబ్, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పెద్దేరు శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీ పెద్దేరు ప్రాజెక్టు సమీపంలోని శివాలయంలో ఆదివారం భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటక కేంద్రమైన పెద్దేరు ప్రాజెక్టుకు వచ్చిన భక్తులు శివాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో మల్లయ్య కొండ ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి వారికి దూప దీప నైవేద్యాలతో పాటు అర్చనలు, అభిషేకాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెద్దేరు ప్రాజెక్టు మొరవ నీటిలో విన్యాసాలు చేయరాదని, ప్రమాదకరమైన నీటి వాగుల వైపు వెళ్లరాదని సర్పంచ్ భూదేవి పర్యాటకులను హెచ్చరించారు. పార్కు నిర్మాణంపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని భక్తులు కొనియాడారు.

## సొంత నిధులతో చెరువులకు నీరు

– శ్రీకారం చుట్టిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

కమలాపురం, చదిపిరాళ్ల చెరువుకు సొంత నిధులతో కాలువ పనులు చేయించి నీటిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెప్పించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు ఎక్కువ వస్తున్నా చెరువుకు నీటిని తెప్పించలేని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. అప్పారావుపల్లె వద్ద చెక్ డ్యాం నిర్మాణాలు టెండర్లు అయిపోయినప్పటికీ కమిషన్ ఇవ్వలేదని పనులు ఆపిన ఘనత ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిదన్నారు. తన దగ్గరకు వచ్చిన వారికి మాత్రమే టెండరు పనులు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే చెప్పడం ఎంత వరకు సబబు అని పుత్తా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్‌బాషా, ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, నియోజకవర్గ కాపు ప్రచార కార్యదర్శి దాది రామయ్య, శంకర్ యాదవ్, రవీంద్రారెడ్డి, మహేష్ యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామమునిరెడ్డి, పల్లె రామ సుబ్బారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోరాటానికి సిద్ధం కావాలి : ఎస్ఎఫ్ఐ

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ప్రయత్నిస్తున్నాయని అందుకు విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గీతాంజలి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ప్లీనరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను అందించకుండా కార్పొరేట్లకు పొత్తుగా మారి జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకు ఉపహసంహరించకోకపోతే సిఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహం, ఎస్ఎఫ్ఐ నేతలు జానుప్రసాద్, రమణ, మనోజ్, రమేష్ పాల్గొన్నారు.

## చుక్కల భూములకు రెక్కలు...?

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు ఉన్నాయి చుక్కల భూములు ఎక్కడ ఉన్నాయని విషయంపై ఆరా తీయాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటి నుండి రెవెన్యూ దళారీలు చుక్కల భూములను క్రమబద్ధీకరిస్తామంటూ బేరసారాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కావడం వల్ల రాయచోటి చుట్టూ ఉన్న చుక్కల భూములకు అధికమైన రేట్లు రావడం వాటిని క్రమబద్ధీకరించుకోవడానికి ఎంత ఖర్చు కైనా వెనకాడడం లేదు ఈ భూముల వల్ల రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికే ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా మార్చి రికార్డులు ఎక్కించేందుకు రంగం సిద్ధం చేసినట్లు కూడా తెలుస్తుంది అయితే జిల్లా కలెక్టర్ ఏటిపై దృష్టి సారించాలని స్థానికులు భావిస్తున్నారు జిల్లా అనంతరం రాయచోటి పట్టణం లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగింది ఎకరా 10 లక్షలు ఉన్న రేటు జిల్లా ఏర్పడిన తర్వాత కోటి రూపాయలుగా మారింది దీంతో చుక్కల భూములు ఉన్న రైతులు వ్యాపారులు తమ పలుకుబడిన ఉపయోగించి భారీ మొత్తంలో అధికారులకు సమర్పించి చుక్కల భూములను క్రమబద్ధీకరించుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు కొందరికి పర్మిషన్ రావడం జరిగింది ఇంకా దాదాపు 3017 మంది దరఖాస్తులు లాగిన్ లో పెండింగ్ లో ఉన్నాయి 1365 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు చాలామందికి క్రమబద్ధీకరణ పర్మిషన్ రావాల్సి ఉంది రాజకీయ నాయకులు కొందరు రైతుల దగ్గర చుక్కల భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి మేమే క్రమబద్ధకరించుకుంటాం అని చెప్పి తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్లాట్లుగా మార్చి అమ్మడం జరిగింది అయితే ఆ భూములకు ప్రభుత్వం నుంచి క్రమబద్ధీకరణ కొరకు ముమ్మర ప్రయత్నాలు రాజకీయ పలుకుబడులు ఉపయోగిస్తున్నారు అధికారులందరికీ క్రమబద్ధీకరిస్తే ఎకరాకు ఇంత మొట్ట చెబుతామని ఖరారు చేసుకొని అడ్వాన్స్ గా కొంత మొత్తం చెల్లించడం జరుగుతుంది జిల్లా ఉన్నతాధికారులు చుక్కల భూముల విషయంలో రెవెన్యూ అధికారులపై నిక్కచ్చిగా నిజాయితీగా విచారణ చేస్తే అవినీతి అక్రమాలు బయటపడతాయని మేధావులు అభిప్రాయపడుతున్నారు

## విద్యుదాఘాతంతో మహిళ మృతి

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

పెద్దముడియం మండల పరిధిలోని సుద్దపల్లె గ్రామానికి చెందిన చాకలి నాగ లక్షుమ్మ(32) ఆదివారం ఉదయం 11 గంటలకు విద్యుత్తు తీగలు తగలడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పెద్దముడియం పోలీసులు తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి మృతురాలి బంధువులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు నాయకులు, అధికారులు ఉన్నారు.

## త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల పరిచయ, ప్రచార కార్యక్రమం

కాశినాయన, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

ఈనెల కృష్ణాష్టమి సందర్భంగా త్రైత సిద్ధాంతం – ప్రబోధ సేవా సమితి కంభం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య ప్రబోధానంద భగవద్గీత, అనుబంధ అధ్యాత్మిక గ్రంథాలను కాశినాయన మండలం నర్సపురంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలపరిచయ, ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆత్మజ్ఞాన సందేశములు గల త్రైత సిద్ధాంతం భగవద్గీత, అనుబంధ గ్రంథములను స్వామివారి ఆత్మజ్ఞాన సందేశ ప్రసంగములను ప్రదర్శనలో ఉంచి, ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీతను పరిచయం చేయడం జరిగింది. భవిష్యత్‌లో కూడా ఆచార్య ప్రబోధానంద యోగేశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ప్రతి గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి కుంభం కమిటీ అధ్యక్షుడు నర్రా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి కంభం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు నర్రా శ్రీనివాసరెడ్డి, సిహెచ్ రామకృష్ణారెడ్డి, ఎం. కోటయ్య, జి. రాజ్యలక్ష్మీ, జయశ్రీ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై కేసు పెట్టడం విరమించుకోవాలి: సిపిఐ

కాశినాయన, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

పౌర హక్కులకు భంగం కలిగించే పోలీసు యాక్ట్ 30 చట్టాన్ని ఎత్తివేయాలని, ప్రజల హక్కుల కోసం మాట్లాడే వారిపైన ప్రభుత్వం ఆంక్షలు విధించి అక్రమ కేసులు, నోటీసులు, నిర్బంధాలు ఆపాలని సిపిఐ కాకినాడ మండల కార్యదర్శి ఎదురు సుబ్బారెడ్డి పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రమణకు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి ప్రజా ప్రతినిధిగా కాకుండా నియంతలా మారారని ఇటువంటి నియంతృత్వాన్ని రాజ్యాంగ వ్యతిరేక పాలనను వ్యతిరేకించాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు.

## బజార్ రౌడీలా ప్రవరిస్తున్న కొడాలి నాని

రాయచోటి, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి నాని బజారు రౌడీల ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా ఆరోపించారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తన అనుచరుల ద్వారా, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తెలుగుదేశం పార్టీ నాయకులను పురుష పదజాలాలతో మాట్లాడడం సభ్య సమాజం తలదించేకునేలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ప్రతి విషయం గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సిపికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చూసుకుంటూ ముందుకు పోయామన్నారు. ఈ కార్యక్రమంలో గన్‌మెన్ రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రాయచోటి, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

రాయచోటి వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఎపి శాసన సభ వ్యవహారాల సమన్వకర్త, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాషా, మార్కెట్ కమిటి ఛైర్మెన్ అన్వర్ బాషా, శిబ్యాల విజయభాస్కర్, జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి, జడ్పీటిసి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి మదన్మోహన్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు హబీబ్ ఖాన్, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మిథున్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయ ఉద్యోగులా? విద్యుత్తు ఉద్యోగులా?

– కామనూరు శ్రీనివాసులురెడ్డి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎనర్జీ అసిస్టెంట్లు (జేఎల్ఎం గ్రేడ్–3) జిల్లా సదస్సు ఆదివారం కడప జిల్లాలోని కడప నగరంలోని యూటీఎఫ్ భవనం నందు జిల్లా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వీరు సచివాలయ ఉద్యోగులా? లేక విద్యుత్తు సంస్థ ఉద్యోగులా ఎనర్జీ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించండి. విద్యుత్తు ఉద్యోగుల మాదిరిగానే వీరికి హక్కులు కావాలని బయోమెట్రిక్ విధానంలో మండలంలో ఎక్కడ నుంచైనా బయోమెట్రిక్‌కు సడలింపు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లోని వేతనాలు వెంటనే చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని తెలిపారు. అలాగే పోలీసులు వెరిఫికేషన్ త్వరగా చేయాలని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు ఉన్న అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్షుడు నాయబ్ రసూల్ మాట్లాడుతూ సంఘం, పోరాటం చేయడం ద్వారా మన హక్కులు సాధించేందుకు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కావునా జిల్లాలోని ఎనర్జీ అసిస్టెంట్లందరూ ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులురెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి

# ప్రజాస్వామ్యాన్ని హరిస్తున్న 30 యాక్ట్ రద్దు చేయాలి

– రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా పౌరుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న పోలీసు 30 యాక్ట్‌ను ఎత్తి వేయాలని ప్రజల హక్కుల కోసం మాట్లాడే వారిపైన ప్రభుత్వం పోలీసుల నిర్బంధం ఆపాలని కడప నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అధ్యక్షత వహించగా ప్రజల ప్రాథమిక హక్కులను హరించే పోలీస్ చట్టాలను, వాటిని రూపొందించిన ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి, ఆంజనేయులు, సుబ్రమణ్యం, చంద్ర శేఖర్, బషీరున్నీసా, విజయలక్ష్మి, వేణుగోపాల్, బాదుల్లా, ఓబయ్య, సావంత్, సుధాకర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, మనోహర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, మునెయ్య, సుబ్బరాయుడు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చైతన్య, సీపీఐ నగర నాయకులు మల్లికార్జున, బ్రహ్మం, నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ఆర్.బాబు, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్రుల సమస్యల కోసం పాటుపడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

గల్ఫ్ దేశాలలో ఉంటున్న ప్రవాసాంధ్రుల సమస్యల కోసం పార్లమెంటు సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి పాటుపడుతున్నారని వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి అన్నారు. కువైట్‌లోని మాలియా నగరంలో గల పవన్ రెస్టారెంట్ నందు, వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కువైట్ కమిటీ సభ్యుల మధ్య భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ దేశాలలో ఉంటున్న ప్రవాసాంధ్రులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, పరిష్కరించేందుకు కృషి చేస్తానని మిథున్‌రెడ్డి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ కువైట్ కమిటీ కో కన్వీనర్ ఎంవీ నరసారెడ్డి, ప్రధాన కోశాధికారి ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేశ్వరరెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు మన్నూర్ చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ ఇన్‌ఛార్జి, రమణయ్య, విభాగాల ఇన్‌ఛార్జిలు మర్రి కళ్యాణ్, షేక్ అబ్దుల్ గఫార్, పి.సురేష్‌కుమార్‌రెడ్డి, అబుతురాబ్, మూల పల్లె రమణారెడ్డి, హరినాథ్ చౌదరి, గోవింద రాజు, సుబ్బారెడ్డి, మణి, గజ్జ నరసారెడ్డి, తురకా వెంకట సుబ్బయ్య, కుమార్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కోడూరు మణి, రాజశేఖర్, నరేష్, రాజు, కువైట్ జగన్ సైన్యం అధ్యక్షుడు షేక్ బాషా, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మిథున్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం ఎల్లాయపల్లె పంచాయతీలో ఉన్న ఎస్టీ కాలనీ వద్ద సర్పంచు జరుగు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిథునన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని విధాలా మిథునన్న ఆరోగ్యంగా ఉండి ఆ భగవంతుడు మంచి చేయాలని ప్రార్థిస్తూ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచుకున్నారు. జరుగు నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడంతో పాటు రాజంపేట పార్లమెంటరీ విభాగంలో మిథునన్న అన్ని గ్రామాల్లోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మణి, సర్పంచులు పోలి పాపిరెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని క్షమాపణ చెప్పాలి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

నానీ మహిళలను అవమాన పరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, ఉపాధి హామీ కౌన్సిల్ మాజీ సభ్యుడు పీరయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొడాలి నాని, వల్లభనేని వంశీ పుట్టుక కూడా మనిసి పుట్టుకేనా అని మండిపడ్డారు. వీరు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ భార్య, కూతుళ్లు ఆడవారే అని ఆడవారిని అలా మాట్లాడడం ఎంత వరకు సమంజసమని హితవు పలికారు. మహిళలను వ్యాఖ్యానించిన వీరు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంటు కార్యదర్శి సురేష్, పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుర్రప్ప, టీడీపీ నేతలు సాయిబాబా, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బేపారి మహ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

రాయచోటి రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

ఎంపి మిథున్ రెడ్డి,అన్నమ య్య జిల్లా అధ్యక్షులు గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి అన్నివిధాల అభివృద్ధి పథం లో నడుస్తుందన్నారు. వైసిపి మైనా ర్టీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ బెపారి మహ్మద్ ఖాన్.ప్రజా సేవకుడు అభివృద్ధి ప్రదాత లోక సభ ప్యానెల్ స్పీకర్,రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఘనంగా నిర్వహించారు.వారి జన్మదిన వేడుకలు పురస్కరిం చుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా పట్టణంలో ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు సీనియర్ వైద్యులు రెడ్డి మహే శ్వర రాజ్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహమాన్, కౌన్సలర్లు,వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి అన్న జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు,కార్యకర్తలు ఒక పండుగ లా జరుపుకోవడం చాలా అభినందనియమ మని అన్నారు.కరోనా సమయంలో కరోనా రోగులకు ఆక్సిజన్ కొరతా లేకుండా ఆసుపత్రి లోని ఆక్సిజన ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రాణా నిలిచారన్నారు .అంతే కాకుండా సుమారు 80 లక్షలు పైగా ఎంపి నిధులతో మసీదులు ,స్మశాన వాటిక లు ,ఈద్గా ప్రహరి గోడ నిర్మాణాలకు సహకరించాన్నారు .ఎంపీ మిథున్ రెడ్డి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఎంపి మిథున్ రెడ్డి ,గడికోట శ్రీకాంత్ రెడ్డి లు ఇద్దరు రాయచోటి రెండు కళ్ళు లాంటి వారన్నారు .ఎంపి మిథున్ రెడ్డి గారికి మా మైనార్టీ శాఖ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్, రెండో వార్డ్ వైసిపి నాయకులు శ్యామ్, మాజీ కౌన్సిలర్ అన్నా సలీం,బేపారి అసద్, మాసాపేట వైసిపి నాయకులు అమీర్ జావీద్, కొత్తపల్లి ఇంతియాజ్, ఖదీర్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకో

రాజంపేట పార్లమెంటరీ తెలుగుయువత నవీన్

కురబలకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే కొడాలి నాని సభ్యత సమస్కారం మరచి అచ్చోసి ఆంబోతులా ప్రవర్తిస్తున్న తీరును సిఎం జగన్ ప్రోత్స హిస్తున్నారని టిడిపి పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు నవీన్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయూబ్, ఉపాధ్యక్షులు రెడ్డప్పనాయుడులు ఆరోపించారు. ఆదివారం అంగళ్ళులోని మాట్లాడుతూ చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులను తిట్టడం కోసమే జగన్ కొడాలి నానిని ఉంచుకొన్నట్లు ఉందని వారు తెలిపారు. నాని నోరు అదుపు చేసుకోకపోతే భవిష్యత్తులో ఇంతకుమించి అనుభవిస్తారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి సభ్యతా సంస్కారం లేనివారిని పార్టీలో ఉంచుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా చందబ్రాబు కుటుంబసభ్యులను, టిడిపి నాయకులను భూతులు పురాణం, దాడులు చేయిస్తూ రౌడీరాజ్యంకు ప్రోత్స హిస్తున్నారన్నారు. కొడాలి నానిపై చర్య లుతీసుకోకపోగా ముఖ్యమంత్రి పైశాసిక ఆనందాన్ని పొందుతున్నారని తెలిపారు.

# గాలిమాటలు చెప్పి రాష్ట్రం అదోగతి

సురేంద్రయాదవ్

కురబలకోట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

వెయ్యి అపద్దాలు చెప్పి పెళ్ళిచేయాలన్న చందాన ఎన్నికల్లో పలు అపద్దాలు, గాలిమాటలు చెప్పి ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన జగన్ రాష్ట్రాన్ని అదోగతి పాలు పట్టించారని అన్నమయ్యజిల్లా టిడిపి బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖలను భ్రష్టు పట్టించి దీవాలా తీయించారన్నారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను చార్జీల వడ్డనతో వారి నడ్డి విరుస్తున్నారన్నారు. సభ్యత సంస్కారంలేని నాయకులను పార్టీలో ఉంచుకొని వారిచే చంద్రబాబు కుటుంబసభ్యులను దూషించడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. వారు దాడులు చేస్తూ బండబూతులు తిడుతున్న వైనాన్ని సిఎం జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు దీనిని గమనిస్తున్నారని వైకాపాకు బుద్ధి చెపుతారని తెలిపారు.

# ఉత్తమ ర్యాంకర్ అనూషకు సన్మానం

కలికిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన అనూషకు తొగటవీర క్షత్రియులు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. కలికిరికి చెందిన ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, రెడ్డిరాజేశ్వరిల కుమార్తె అనూష నీట్ పరీక్షల్లో ప్రతిభ కనపరచి 637వ ర్యాంకు సాధించింది. ఈ విద్యార్థినిని చిత్తూరుజిల్లా తొగటవీరక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ మరిన్ని ఉనత్న శిఖరాలను అదిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాక్షించారు. అనంతరం విద్యార్థిని అనూషను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి రాధాక్రిష్ణ, మోడెం చెంగల్‌రాయులు, రవిప్రకాష్, వెంకటనారాయణ, పురం వెంకటనారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశమే హద్దుగా.. మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

– అంబరాన్ని అంటిన సంబరాలు – ఆనందంలో మునిగిన వైసీపీ శ్రేణులు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

రాజంపేట పార్లమెంటు సభ్యులు లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆకాశమే హద్దుగా సంబరాలు అంబరాన్నంటాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ముక్కవారిపల్లె గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయి వికాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ముక్కవారి టీటీడీ కళ్యాణ మండపంలో 50 కేజీల కేక్ కట్ చేసి వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి ఆయన అభిమానాన్ని చాటుకున్నారు. రైల్వే కోడూరు నుంచి ముక్కవారిపల్లె వరకు పెద్ద పెద్ద ఫ్లెక్సీలలో మిథున్‌రెడ్డి ఫొటోలు ప్రింట్ చేయించి ఎటు చూసినా ఫ్లెక్సీలతో కిక్కిరిసిపోయేలా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు వేయడంతో పాటు పేదలకు అన్నదానం ఏర్పాటు చేసి జీవన జ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్దఓరంపాడు గౌరీశంకర సిద్ధేశ్వర ఆలయంలో మిథున్‌రెడ్డి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో ఉండాలని పూజలు చేయించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున నియోజకవర్గంలో ఉన్న వైసీపీ అభిమానులు పాల్గొని జన్మదిన వేడుకలలో ఆనందాన్ని పంచుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పేదలకు మేమున్నామంటూ భరోసా ఇస్తూ ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా వందల మందికి ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడిలా ఆర్థిక సాయం చేస్తూ ముందుకు సాగుతున్న సాయివికాస్‌రెడ్డికి ఫోన్‌లో మిథున్‌రెడ్డి అభినందనలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అభిమానాన్ని ఎప్పటికీ మరువలేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముక్కా మధుసూదన్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, కౌలూరు సుబ్రమణ్యంరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సిగమాల రఘునాథ్‌రెడ్డి, తిరుపాల్, అన్నపూర్ణమ్మ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

వేంపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వేంపల్లెలో బి.రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు 62వేల మంది ఉండగా, రాష్ట్రంలో 20.60 లక్షల మంది వరకు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు కాబడి ఉన్నారన్నారు. కార్యక్ర మంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం వేంపల్లె నాయకులు బి.రామాంజనేయులు, బాలాజి, ఓబులేసు, రమణయ్య, నాగేశ్వరరావు, జమాల్‌బాషా, గౌసుల్లా, బాలయ్య, సురేష్, చలప తి, నాగమల్లయ్య, బాబు, రమణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రోప్ స్కిప్పింగ్ విజేత ఉమ్మడి చిత్తూరు జిల్లా

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:

పట్టణంలోని జడ్పి హైస్కూల్‌లో రెండు రోజులుగా నిర్వహించిన రోప్‌స్కిప్పింగ్ పోటీలు ఆదివారం ముగిశాయి, రోప్ స్కిప్పింగ్ ఆల్‌రౌండర్ విజేతగా ఉమ్మడి చిత్తూరుజిల్లా కైవసంచేసుకోగా రన్నర్స్‌లో విశాఖజిల్లా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపి రోప్ స్కిప్పింగ్ అసోయేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. వచ్చేనెలలో జాతీయస్థాయిలో ఢిల్లీలో రోప్ స్కిప్పింగ్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ప్రతిభచూపిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. గెలుపొందిన జట్లుకు జ్ఞాపికలు ప్రసంశాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మురళి, పిఈటిలు శంకర్, దేవకమ్మ, ప్రసాద్, ఉపాధ్యాకులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు నిర్మాణంతో తంబళ్లపల్లెకు మహర్దశ

– సింగిల్ విండో ఛైర్మన్ భార్గవ్‌రెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

దశాబ్దాలుగా తంబళ్లపల్లె నియోజకవర్గానికి సహకార బ్యాంకు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సింగల్‌విండో అధ్యక్షుడు కైమొంక భార్గవ్‌రెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో స్థానిక రైతులు సింగల్ విండో కార్యాలయానికి వ్యవసాయ రుణాలు, బంగారు కోసం కన్నెమడుగు, అంగళ్లకు తరలి వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో సహకార బ్యాంకు నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన రూ.50లక్షలు మంజూరు చేసిన ఘనత ఆయన దక్కించుకున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె నడిబొడ్డులో భవన నిర్మానం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి సారధ్యంలో శరవేగంగా పనులు పూర్తి కావస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రైతులకు వ్యవసాయ రుణాలు, బంగారు తాకట్టు రుణాలు, చిన్న వ్యాపారులకు రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లతో పాటు ఏటీఎం సౌకర్యం కూడా రైతులకు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో పని చేసిన ఏ ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే జిల్లాలోనే మొదటి సహకార బ్యాంకు నిర్మాణానికి సహకరించి రైతు బాంధవుడుగా నిలిచిన ఆయనకు స్థానిక రైతులు, ప్రజలు, వ్యాపారస్థులు రుణపడి ఉంటారని కొనియాడారు.

# గుర్రంకొండలో ఘనంగా ఎంపి జన్మదిన వేడుకలు

గుర్రంకొండ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల కోఆప్షన్ సభ్యులు అప్పల్ల అధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవినాయక్, సర్పంచ్ జమీర్‌అలీఖాన్ అధ్వర్యంలో నిర్వహించి కేక్ కట్ చేశారు. ఇలాంటి పుట్టినరోజులు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు జరుపుకొన్నారు.మరెన్నో ఉన్నత పదవులను అదిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముక్తియార్‌అలీఖాన్, మాజీ ఎంపిపి నక్కా చంద్రశేకర్, మండల ఆర్‌బికే ఛైర్మన్ జయచంద్రారెడ్డి, ఎంపిటిసి ఖధీర్, నూర్, సింగిల్‌వెండ్ ఛైర్మన్ వెంకటశివారెడ్డి, హౌస్‌ఫెడ్ ఛైర్మన్ నక్కా గోపి, కుమార్, సాయిబాబా, సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పట్టణంలో అన్నదానం, రక్తదాన శిభిరాలు

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత, ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. రక్తాదానాలు, అన్నదానాలు నిర్వహించారు. పట్టణంలో మిథున్‌రెడ్డి జన్మదిన వేడుకలను పేర్కొంటూ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్‌లు వేర్వేరుగా ఎంపి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. అదే విధంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి పేదలకు అన్నదానం చేశారు. నీరుగట్టువారిపల్లెలో వైసిపి నాయకులు భువనేశ్వర్‌సత్య ఎంపి జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. మార్కెట్‌యార్డు ఛైర్‌పర్సన్ తట్టిశారద, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దండాల రవిచంద్రారెడ్డి, ఆనంద పార్థసారధి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నూర్‌ఆజామ్, వైసిపి నాయకులు తట్టి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ బోర్‌వెల్ మహేష్, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, పాల్‌చంద్రశేఖర్, శారదారెడ్డి, గిరిజాసాయిశేఖర్‌రెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, సర్పంచ్‌లు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. బెంగుళూరు రోడ్డులోని కేఎంఆర్ కాంప్లెక్స్ వద్ద సర్పంచ్ పసుపులేటి చలపతి, కనుగొండ మద్దిరెడ్డిల ఆధ్వర్యంలో ఎంపి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# అధికార జులంతో ఉద్యమాలు ఆపలేరు

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

మదనపల్లె, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

సిపిఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడేళ్ళు అయినా ఇంతవరకు రద్దు చేయకపోవడం భావ్యం కాదని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రకాష్ తెలిపారు. అధికార జులుంతో ఉద్యమాలు ఆపలేరని హెచ్చరించారు. ఆదివారం పీలేరు ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌హాలులో ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఆవిర్భావ సభ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం.రెడ్డిరమేష్‌బాబు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు నూకల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు, పదేవివరమణ డివైఈఓ వాసుదేవనాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు మినహా జిపిఎస్ లేదా ఇతర ప్రత్యామ్నాయాలను నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అంగీకరించిందన్నారు. సిపిఎస్ రద్దు కోసం శాంతియుతంగా చేపట్టిన ఉద్యమాల పట్ల ఉపాధ్యాయులను ప్రేరిపణ చేస్తే వారిపై కేసు పెడితే తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పివి.రమణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

# భూఘర్షణలో నలుగురికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :

భూ ఘర్షణలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురిపై దాడిచేసి గాయపరిచిన సంఘటన మొలకలచెరువులో జరిగింది. పోలీసుల కథనం మేరకు నాయునిచెరువు పల్లెకు చెందిన గుండావారిపల్లెపంచాయితీ క్రిష్ణప్ప అతని సోదరుడు శంకరప్పల మధ్య భూవివాదం ఉంది. ఈ విషయంపై శనివారం రాత్రి శంకరప్ప తల్లి సుబ్బమ్మ(80) దాడిచేస్తుండగా క్రిష్ణప్ప, కుటుంబసభ్యులు అడ్డుకొన్నారు. శంకరప్ప కుమారుడు జగదీష్ ఆగ్రహించి క్రిష్ణప్ప, అతని భార్యశోభ, కుమార్లె లావణ్యలపై దాడిచేసి గాయపరిచాడు.గాయపడిన వారిని మదనపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్సలు పొందుతున్నారు. ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఐదు మంది జూదరుల అరెస్టు

వేంపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

వేంపల్లె మండలంలోని రామిరెడ్డిపల్లె గ్రామంలో ఐదు మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపాల

## శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

బద్వేలు రూరల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారికి శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సౌదరి వెంకటసుబ్బా రెడ్డి ఆధ్వర్యం లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు వేకువజాము నుండే నిర్వహించడం జరిగిందని, అమ్మవారికి ప్రీతికరమైన పొంగళ్ళు కార్యక్రమం నిర్వ హించామని తెలిపారు.కార్యక్రమంలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ లీగల్ అడ్వకేట్ కృష్ణ, ట్రస్ట్ మేనేజర్ ఆరిఫ్ బాష, రవి శంకర్, భక్తులు పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

– గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

గర్భవతులు ఆకు కూరలు, పండ్లు, పాలు లాంటి పౌష్టికాహా రం క్రమం తప్పకుండా తీసుకోవ డం ద్వారా తల్లీ, బిడ్డ క్షేమంగా ఉంటారని సంజీవని మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర అన్నారు. ఈ సందర్భంగా సంజీవని స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బద్వేలు మరియు గోఎ వరం మండలం జే.బి.పేట లో గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర ఆధ్వర్యంలో పలువురు గర్భిణీ మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసర మైన మందులను అందజేశారు. అనంతరం గైనకాలజిస్ట్ డా॥ పవిత్ర మాట్లాడు తూ గర్భవతులు ప్రతి ఒక్కరూ గర్భస్థ సమయంలో తల్లికి, బిడ్డకు సరిపడ ఆహారం తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవడం వలన ఆరో గ్యంగా ఉండవచ్చన్నారు. తగిన నిద్ర, విశ్రాంతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా వ్యాయామం, నడక లాంటివి పాటించడం మం చిదని, గర్భవతులు, బాలింతలు అదనపు ఆహారం తప్పకుండా తీసుకోవాలని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంజీవని హాస్పిటల్ డా॥ కోటా సుమన్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని అనంతపురం గ్రామంలో కలిసి ఉన్న శ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లి ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని అమ్మవారి కి ప్రత్యేక బోనాలు, మొక్కుబడులు చెల్లించారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో రవీంద్ర రాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అనంతరం చెల్లు వంశీయులు గంగన్న కుటుంబీకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సురేంద్ర, గంగన్న, ఆలయ సిబ్బంది నారాయణ, నాగేశ్వరమ్మ, మార్కెండేయ, మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజలపై బాదుడే బాదుడు

– పాల్గొన్న కమిటీ అధ్యక్షుడు ఎస్.పి.గంగిరెడ్డి

పెండ్లిమర్రి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

ప్రజలపై వైసీపీ ప్రభుత్వం బాదుడే బాదుడుతో తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారని మం డల కమిటీ అధ్యక్షుడు ఎస్.పి. గంగిరెడ్డి అన్నారు. తిప్పిరెడ్డిపల్లె లో ఆదివారం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఇంటింటికి తిరు గుతూ ధరలపై ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలలో ప్రజలకు మోసం చేశారని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు సబ్సిడీ విష యంలో పూర్తిగా డ్రిప్, కరెంటు ఛార్జీలు వసూలు తదితరాలపై భారీగా ధరలు పెంచడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ పొలతల ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, అన్నమయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాసన మండలికి సమస్యలపై పోరాడే వ్యక్తిని గెలిపించండి

రాయచోటి, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

త్వరలో జరగబోయే శాసన మండలికి నిరుద్యోగ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడే వ్యక్తిని గెలిపించాలని డాక్టర్ పోతుల నాగరాజు ఓటర్లను కోరారు. ఆదివారం రాయచోటి పట్టణంలో వివిధ ప్రజా సంఘాలను, ఉద్యోగ సంఘాలను కలిసి 2023 మార్చిలో జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరు ద్యోగుల పక్షాన, ఉద్యోగ, పాధ్యాయుల సమస్యల పట్ల, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు టైమ్ స్కేల్ ఇవ్వాలని, ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాన్ని కూడా ప్రశ్నిస్తూ సమాజంలో సమాజంలో మంచి మార్పు కోసం పనిచేస్తున్న పోతుల నాగరాజుకు అండగా నివాలన్నారు. జిల్లాలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యరిస్తూ అక్టోబర్ 1వ తేదీ నుండి నవంబర్ 7వ తేదీ వరకు జరిగే ఓటు నమోదు కార్యక్రమంలో 2019 అక్టోబన్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ ఓటును ఆన్‌లైన్ ద్వారా, ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయంలలో తమ ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు పిలుపునిచ్చారు.

## వ్యక్తి గొంతుకోసిన దుండగులు

ప్రాణాపాయ స్థితిలో చుక్కా రామయ్య

చిట్వేలి, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుమీద పల్లె గ్రామానికి చెందిన చుక్కా రామయ్య వయస్సు 51(తండ్రి సుబ్బరాయుడు) ను ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి గొంతు కోశారు. సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు రామయ్య చిన్నపిల్లలకు తాయెత్తులు మంత్ర పూజలు కొనసాగిస్తూ కోడూరు లోని ఒక బాలికకు ఇటీవల మంత్ర పూజలు కొనసాగించారని ఏవో కారణాలవల్ల ఆ పాప ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబీకులు రామయ్య పై కక్షగట్టి ఆదివారం నాడు వ్యక్తిగత అవసరాల కోసం రైల్వే కోడూరు కు తన రెండో భార్య లక్ష్మీదేవితో కలిసి టీవీఎస్ మోటార్ సైకిల్ పై వెళ్లి, చిట్వేలికి తిరిగి వస్తున్న క్రమంలో సిద్దారెడ్డిపల్లి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు స్కార్పియో వాహనంతో ఢీ కొట్టి వారిపురి కళ్ళల్లో కారంపొడి చెల్లి, చుక్కా రామయ్యను క్రికెట్ వికెట్లకు ఉపయోగించే సాధనాలతో మొదటగా తలపై కొట్టి తర్వాత కత్తితో గొంతు కోసినట్లు,తాను తీవ్ర ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నట్లు చుక్కా రామయ్య మొదటి భార్య వెంకటసుబ్బమ్మ ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మట్టి తోలుతున్న 3 ట్రాక్టర్లు స్వాధీనం

అట్లూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

మండలంలోని తం బళ్ళగొంది పంచాయి తీలోని యర్రబల్లె సమీపం లో ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలి స్తున్నారని స్థానికులు బ ద్వేలు ఆర్డీవో వెంకట రమణకు ఫిర్యాదు చేయడం తో రెవిన్యూ సిబ్బంది అక్రమంగా మట్టి తోలుతున్న 3 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. నిబంధనలకు అతిక్రమించి ముందస్తుగా ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలిస్తుండగా రెవిన్యూ సిబ్బంది ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## దసరా ఉత్సవాలకు పందిరి పూజ

ఈ నెల 26 నుండి అక్టోబర్ 6 వరకు దసరా మహోత్సవాలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :

ఈ నెల 26 నుండి అక్టోబరు 6వ తారీఖు వరకు 11 రోజుల పాటు దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముందుగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద దసరా పండుగకు పందిరి పూజ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు మా ట్లాడుతూ ఈ సంవత్సరం దసరా మహోత్సవాలు 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రొద్దుటూరుకు ధీటుగా ఉత్సవాలు నిర్వహించేందుకు ముందస్తు జాగ్ర త్తలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల వెంకటేశ్వర్లు, చలపాటి రవి, శ్రీనివాసులుతో పాటు పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించిన దేవగుడి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం గూ డెం చెరువు పంచాయతీ పరిధి లోని రాజీవ్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న ఆయ న ట్యాంకర్ల ద్వారా మంచినీ టిని సరఫరా చేశారు. దీంతో కాలనీ వాసులు సం తోషం వ్యక్తం చేశారు. ఆంజనేయులు, సాయికుమార్, సూరి పాల్గొన్నారు.

## యువత ఆధ్వర్యంలో రెడ్డివారిపల్లి హరిజనవాడకు మట్టి రోడ్డు ఏర్పాటు

– యువత సొంత నిధులతో మట్టి రోడ్డు ఏర్పాటు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని రెడ్డివారిపల్లి హరిజనవాడ రోడ్డు కొన్ని సంవ త్సరాలుగా చాలా అధ్వానంగా ఉండేది. కొద్దిపాటి వర్షం వస్తే గుంతలు నిండా నీరు ఉండి దా రి నుంచి ఎలా వెళ్లాలనీ ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఈ తరుణంలో గ్రామం లోని యువత తమ సొంత నిధులతో జేసీబీ ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకొని రోడ్డు ఏర్పాటు గతంలో లక్కిరెడ్డిపల్లె నుంచి హరిజనవాడకు వెళ్లే రోడ్డు చాలా అధ్వా నంగా ఉండేది. ద్విచక్ర వాహనాలు కాలినడకన వెళ్లాలంటే నరకం అనుభవించే వారు. ఎలాగైనా తమ గ్రామానికి రోడ్డు ఏర్పాటు చేయాలని యువత నిర్మించు కుంది. యువత ఆధ్వర్యంలో చందాలు వేసుకొని గుంతలుగా ఉన్న రోడ్డును పొక్లెన్ ట్రాక్టరుతో రోడ్డంతా మట్టి తోలి చదును చేయించారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రెడ్డివారిపల్లి హరిజనవాడ గ్రామస్థులు రోడ్డు గుంతలు పూడ్చుకొని రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు.

## జెఈఈ అడ్వాన్స్‌లో 565వ ర్యాంకు సాధించిన సరస్వతి పుత్రిక సాత్విక

చిన్నమండెం, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన కుమారకాల్వ విజయసారధి రెడ్డి కుమార్తె సా త్విక అలిండియా జెఈఈ అడ్వాన్స్ పరీక్షలలో ఈడబ్ల్యు ఎస్‌లో 565 ర్యాంకు సాధించి మండలంలో సరస్వతి పుత్రికగా నిలిచింది. ఈ అమ్మాయి అన్ని తరగతులలో కూడా 95 శాతంకు పైగా మార్కులు సాధిస్తూ ప్రతిభను చాటుతోంది. ఇదే క్రమంలో విజయవాడ చైతన్య కాలేజీలో ఇంటర్ చదివి అడ్వాన్స్ పరీక్షలలో మంచి ర్యాంకు సాధించడంతో పలు వురు అభినందించారు. ఈ ర్యాంక్ ద్వారా తనకు చెన్నై, భువనేశ్ వర్ ఐఐటి కాలే జిలలో సీటు వస్తుందని కంప్యూటర్ విద్య అభ్యసించనున్నట్లు ఆమె తెలిపారు.

## సీఎం జగన్ చిత్రపటానికి దివ్యాంగుల పాలాభిషేకం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పులివెందులలో దివ్యాంగులు ఆదివారం పాలా భిషేకం చేశారు. రాష్ట్రంలోని 30లక్షల మంది దివ్యాంగుల ఆకాంక్షలకు అనుగుణంగా, విక లాంగుల హక్కుల చట్టం2016 సెక్షన్ 34ప్రకారం దివ్యాంగులకు ఉద్యోగాలలో, పదోన్నతులలో 4శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ప్రభుత్వం సీఎం నిర్ణయిం చడం హర్షనీయమన్నారు. అలాగే 1996 ఏపీ సబార్డినేట్ సర్వీసు రూల్స్‌ను సవరణ చేస్తూ, రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదించడం, అదే విధంగా వైఎస్ఆర్ కల్యా ణమస్తు పథకంలో భాగంగా వికలాంగులైన వ్యక్తులను వివాహం చేసుకున్న సక లాంగులకు రూ.1.50లక్షల వివాహప్రోత్సాహక బహుమతిని ప్రకటించడం ది వ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపే చర్య అన్నారు. ఏపీ దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కేకు కట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పౌరసరఫరాల శాఖ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, వికలాంగుల గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ఆర్.వెంకట సుబ్బయ్య, లింగాల, సింహాద్రిపురం మండల వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, గురజాల అజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సునీల్, బషీర్, మహమ్మద్‌వల్లి, రాజు, బాబు, మేరీ, సిద్దారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా మానవత అభివృద్ధికి కృషి చేద్దాం

వేంపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

సభ్యులందరం సమిష్టిగా మానవత సంస్థ అభివృద్ధికి కృషి చేద్దామని ఆ సంస్థ కార్య వర్గ అధ్యక్షుడు కావలి కృష్ణతే జ అన్నారు. ఆదివారం వేంప ల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ మొదటి సమావేశం నిర్వహించారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ గురించి సభ్యులు చర్చించారు. ఈ సంద ర్భంగా అధ్యక్షుడు కృష్ణతేజ మాట్లాడుతూ సంస్థ భవన నిర్మాణానికి కేటాయిం చిన స్థలంలో నిర్మాణ పనులకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు. అలాగే దాతల నుండి కూడా సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణను సిద్ధం కావాలని కోరారు. అక్టోబరు 1వ తేదీన మానవత రక్తనిధి ఆధ్వర్యంలో బ్లడ్ మ్యాపింగ్ కార్యక్రమానికి సంబంధించిన ప్రణాళికలు, మానవత సంకల్పాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## 250 మందికి వైద్య చికిత్సలు

దువ్వూరు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూ రులో ఆదివారం శ్రీవినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసు నివాస గృహాల వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 250 మం దికి వివిధ రకాల వైద్య చికిత్సలు అందించారు. ఈ వైద్య శిబిరంలో కడపకు చెందిన డాక్టర్ నూరిప్యారీ పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తు తం వర్షాకాలం అయినందున వివిధ రకాల జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు దోమ తెరలు వాడాల న్నారు. ఈ శిబిరంలో వినాయక ఫౌండేషన్ అధ్యక్షుడు గోపాలకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు అండగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం

వేంపల్లె, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

రాష్ట్రంలో పేద ముస్లింలకు అండగా వైఎస్ఆర్‌సీపీ ప్ర భుత్వం ఉందని రాష్ట్ర హజ్‌హౌస్ కమిటి డైరెక్టరు మునీర్ పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి ముస్లిం యువతికి రూ.లక్ష షాదీతోఫా ప్రకటించడం ఎంతో హర్షణీయమని అన్నారు. ఈ పథకం వచ్చే అక్టోబరు మాసం నుండి అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. కరోనా నేపథ్యంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నందున షాదీతోఫా పథకం అమలుకు ఆలస్యమైందని, ఎల్లవేళలా ముస్లింల పక్షపాతిగా వారి సంక్షేమం కోసం కృషి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ని నేడు నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. చంద్రబాబును రాష్ట్ర ప్రజానీకం నమ్మే స్థితిలో లేరని, ఇచ్చిన మాటను కట్టుబడే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఇది మరోసారి రుజువైందన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

– సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం కొత్తపే ట బోస్ నగర్, ఠాగూర్ స్ట్రీట్ ప క్కన ఏర్పాటు చేసిన కార్తికేయ గణేష్ విగ్రహాలను ఘనంగా ని మజ్జనం చేశారు. ఈ కార్యక్రమా నికి ఆదివారం మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వేలంపాటలో లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్న ప్రసాద్‌బాబు అభిమాని ఆయన చేతుల మీదుగా లడ్డు ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఈ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని వినాయకుని ఆశీస్సులతో ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భక్తుల కోలాహలం, బాణా సంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు నడుమ కొబ్బరికాయ కొట్టి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రసాద్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో సుగ వాణి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, ముని, సోమశే ఖర్, ప్రశాంత్, ఆవుల సుబ్బయ్య, సి.వి. ప్రసాద్, గంగాధర్, భద్రి, శివాజీ, నాగార్జున, సాంబ, కోటి, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపయ్య నిమజ్జనం

గాలివీడు, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పాపిరెడ్డిగారి పల్లెలో నెలకొ ల్పిన వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమం ఆదివా రం ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లడ్డును వేలంపాట నిర్వహించారు. స్వామివారి లడ్డును కీర్తిశేషులు కొండ్రె డ్డి నడిపి రెడ్డెన్న కుటుంబ సభ్యులు రూ.49.500లకు దక్కించుకున్నారు. అనంతరం రంగు రంగుల బాణసంచా పేలుస్తూ కోలాటాలు, చక్కభజనలు చేస్తూ ఊరేగించారు. మండలంలో ఏర్పాటు చేసిన అతి పెద్ద 20 అడుగుల విగ్రహాన్ని చూడటానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. 11 రోజుల పాటు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాజంపేట లయన్స్‌క్లబ్‌కు 5 అవార్డులు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

ఉత్తమ సేవలు అందించినందుకు రాజంపేట లయన్స్‌క్లబ్‌కు 5 అవార్డులు దక్కాయి. ఆదివారం నెల్లూరులో రాయలసీమ జిల్లాల లయన్స్ అవార్డు మహోత్సవంలో సేవలందించినందుకు ఈ అవార్డులను లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ బయ్యా రవి ప్రకటించారు. వరదల సమయంలో స్పందించి సర్వస ం కోల్పోయిన వరదబాధితులకు సేవలందించినందుకు, కోవిడ్ సమయంలో అన్నదానం సేవలు అందించినందుకు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎ.వెంకటసుబ్బ య్య, సీనియర్ లయన్స్‌క్లబ్ సభ్యులు టి.లక్ష్మీనారాయణ, ఎస్.అబ్దుల్లా, సయ్య ద్ నాసరుద్దీన్, పోతుగుంట రమేష్‌నాయుడులు అవార్డులను పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పట్టణంలో లయన్స్‌క్లబ్ ద్వారా ప్రజలకు అవసరమైన సేవలందించేందుకు తమవంతు కృషి చేస్తామని పేర్కొ న్నారు. ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని పేర్కొన్నారు.

## పైపులైన్‌కు మరమత్తులు

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రి ఎ దురుగా మెయిన్ రోడ్డులో పైపులైన్ మరమత్తులను ఆదివారం మేజర్ గ్రా మ పంచాయతీ సర్ పంచ్ యనమల సుధాకర్ చేపించారు.

## రాజంపేట ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి చొరవ చూపాలి

ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లకు జర్నలిస్టుల వినతి

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

రాజంపేట ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని అన్నమయ్య ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో మేడా, ఆకేపాటిలను సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని వారు హామి ఇచ్చారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరి, గోపి, ఉపాధ్యక్షులు ఐకె వెంకటరెడ్డి, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పూర్వ వైభవానికి కృషిచేయాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త :

టీడీపీ పూర్వ వైభవం పొం దేందుకు నాయకులు, కార్యకర్తలు, సభ్యులు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసా రథిరెడ్డి అన్నారు. వేముల మం డలం చింతలజూటూరులో ఆదివా రం టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ టీడీపీ హయాంలో పేద ప్రజలకు అందినటువంటి సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు ప్రభుత్వం అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా టీడీపీ సభ్యత్వం తీసుకున్న కుటుంబాలకు సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డి, ఇల్లా రైతు అధికార ప్రతినిధి ఓబుళరెడ్డి యాదవ్, ఐటీడీపీ అన్నారెడ్డి మనోజ్‌కుమార్‌రెడ్డి, పీఏ రాంపుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్వమత ప్రార్థనలు చేసి ఇంటింటికి తిరిగి వైకాపా ప్రభుత్వంలో ప్రజలపై పెరుగుతున్న బాదుడును ప్రజలకు వివరించారు. కార్యక్ర మంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

రక్తదానం చేసిన యువత

పెనగలూరు, సెప్టెంబరు 11 ప్రభాతవార్త

మిథున్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు, ఎపి స్కి ల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొం డూరు అజయ్‌రెడ్డిలు ఆదివా రం చక్రంపేట ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. మిథున్‌రెడ్డి సేవాసమితి గో విందు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో బ్లడ్